సంపుటి : 04 | సంచిక : 96
పేజీలు : 08 | వెల: రూ.5/-
గురువారం
జనవరి 02, 2025
వరంగల్ వాయిస్
Evening Daily
www.epaper.warangalvoice.net | www.warangalvoice.net




## సీఎంను కలిసిన జంగా, బండి

నూతన సంవత్సరం సందర్భంగా గురువారం జూబ్లీహిల్స్ లోని ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి నివాసంలో తెలంగాణ ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ ఛైర్మెన్ జంగా రాఘవ రెడ్డి, టీపీసీసీ అధికార ప్రతినిధి బండి సుధాకర్ గౌడ్ వేర్వేరుగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. సీఎంను శాలువాతో సన్మానించారు.
– వరంగల్ వాయిస్, వరంగల్




# వీరి బంధం మామూలుది కాదు !

వరంగల్ హెడ్ పోస్టాఫీస్ జంక్షన్ నుంచి సీకేఎం ప్రభుత్వ ప్రసూతి ఆస్పత్రి వరకు కేవలం 500 మీటర్ల దూరమే ఉన్నా ఇక్కడ ప్రయాణం ఒక నరకాన్ని తలపిస్తోంది. ఈ రహదారిలో నిత్యం వందలాది మంది గర్భిణులు, బాలింతలు ప్రయాణిస్తూ పడరాని పాట్లు పడుతున్నారు. పురిటి నొప్పులతో ఆస్పత్రికి వచ్చే వారికి పట్టపగలే చుక్కలు కనిపించడం గ్యారెంటీ. హెడ్ పోస్టాఫీస్ నుంచి సీకేఎం ఆస్పత్రి వరకు 30 ఫీట్ల రహదారి ఉన్నా ఇందులో సగ భాగం పూల దుకాణదారులే ఆక్రమిస్తున్నారు. రహదారికి రెండు వైపుల రోడ్డును ఆక్రమించి పూలను యథేచ్ఛగా విక్రయిస్తున్నా నిత్యం అక్కడే విధులు నిర్వర్తించే ట్రాఫిక్ పోలీసులు చోద్యం చూస్తున్నారన్న విమర్శలున్నాయి. అయితే నగర ప్రజలకు ట్రాఫిక్ కష్టాలు లేకుండా చూసుకోవాల్సిన పోలీసులు రోడ్డు ఆక్రమణ దారులతో చేతులు కలిపి మా బంధం దృఢమైనదని నిరూపించుకుంటున్నారు. వారు ఇచ్చే నెల మామూళ్లతోనే తరించిపోతున్నారు. గర్భిణులు, బాలింతలు ఇబ్బందులు పడుతున్నా జాన్తా నై అంటున్నారు. ట్రాఫిక్ సమస్యలపై ఉన్నతాధికారులనుంచి అక్షింతలు పడినపుడు రెండు, మూడు రోజులు హడావిడి చేసి తర్వాత యథా ట్రాఫిక్ పోలీస్, తథా పూల దుకాణాలు అన్నట్లుగా ఇక్కడి పరిస్థితి మారిపోతోంది. కనీసం అమ్మ తనానికైనా గౌరవమిచ్చి ఆమ్యామ్యాల జోలికి పోకుండా ఈ రహదారిలో అక్రమణలు తొలగించాలని గర్భిణులు, వారి బంధువులు కోరుతున్నారు.

-వరంగల్ వాయిస్, వరంగల్ ప్రతినిధి

వివరాలు 2లో..



- పూల దుకాణ యజమానులతో ట్రాఫిక్ పోలీసుల దోస్తానా
- నెలనెల పెద్దమొత్తంలో వసూళ్లు
- గర్భిణులు ఇబ్బందులు పడుతున్నా జాన్తానై
- రహదారి ఆక్రమించిన వారికే వత్తాసు
- చర్యలకు వెనుకడుగేస్తున్న సిబ్బంది
- వరంగల్ హెడ్ పోస్టాఫీస్ నుంచి సీకేఎం ఆస్పత్రి వరకు ట్రాఫిక్ సమస్యలు

2లో..



## అమీనాబాద్ లో కలుపొద్దు

- వరంగల్ కలెక్టరేట్ ఎదుట ధర్నా
- కలెక్టర్ కు వినతి

2లో..



## పేదల పక్షాన పోరాడుతాం..

- మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్
- బీఆర్ఎస్ పార్టీ లీగల్ సెల్ పోస్టర్, క్యాలెండర్ ఆవిష్కరణ

2లో..



## లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయండి

- బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే
- అధికారులతో కలిసి అభివృద్ధి పనుల క్షేత్రస్థాయి పరిశీలన



# వీరి బంధం మాములుది కాదు!

- పూల దుకాణ యజమానులతో ట్రాఫిక్ పోలీసుల దోస్తానా
- నెలనెల పెద్దమొత్తంలో వసూళ్లు
- గర్భిణులు ఇబ్బందులు పడుతున్నా జాన్తా నై
- రహదారి ఆక్రమించిన వారికే వత్తాసు
- చర్యలకు వెనుకడుగేస్తున్న సిబ్బంది
- వరంగల్ హెడ్ పోస్టాఫీస్ నుంచి సీకేఎం ఆస్పత్రి వరకు ట్రాఫిక్ సమస్యలు

**వరంగల్ వాయిస్, వరంగల్ ప్రతినిధి :** వరంగల్ మహా నగరంలో ట్రాఫిక్ సమస్యలు నరకాన్ని చూపిస్తున్నాయి. పాలకుల పట్టింపులేని తనం, అధికారుల నిర్లక్ష్యంతో నగర ప్రజలు ట్రాఫిక్ చక్ర బంధంలో చిక్కుకుంటున్నారు. వరంగల్ హెడ్ పోస్టాఫీస్ జంక్షన్ వాహనదారుల సహనానికి పరీక్షగా మారుతోంది. వరంగల్ రైల్వే స్టేషన్, ఆర్టీసీ బస్ స్టేషన్ వెళ్లే ప్రధాన రహదారితోపాటు బట్టల దుకాణాలు, బంగారం దుకాణాలు, హోల్ సేల్ కిరాణా షాపులు, పల్లీ ఫ్లెక్స్, షాపింగ్ మాళ్లకు వెళ్లేందుకు ఈ జంక్షనే అత్యంత కీలకమైంది. అదే విధంగా ప్రసూతి సేవలకోసం ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన పట్టణ, గ్రామీణ మహిళలు నిత్యం ఈ ప్రాంతంలోనే ఉన్న సీకేఎం ప్రభుత్వ ప్రసూతి ఆస్పత్రికి వస్తుంటారు. ఈ జంక్షన్ నుంచి నిత్యం వేలాది వాహనాలు ప్రయాణిస్తాయంటే అతిశయోక్తి కాదేమో.

### పట్టపగలే చుక్కలు..

వరంగల్ హెడ్ పోస్టాఫీస్ నుంచి సీకేఎం ప్రసూతి అస్పత్రికి చేరాలంటే బాలింతలు, గర్భిణులకు పట్టపగలే చుక్కలు కనిపిస్తున్నాయి. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని వివిధ ప్రాంతాలనుంచి నిత్యం వందలతామంది మహిళలు వైద్య సేవలకోసం ఈ ఆస్పత్రిని ఆశ్రయిస్తున్నారు. కొందరు వరంగల్ బస్టాండ్ లో బస్ దిగి నడక దారిన వస్తే, మరి కొందరు ద్విచక్ర వాహనాలు, ఆటోల్లో ఆస్పత్రికి చేరుకుంటుంటారు. అయితే అమ్మతనానికి విలువనిస్తూ ఈ రహదారి వెంట ఎలాంటి ట్రాఫిక్ సమస్యలు లేకుండా చూడాల్సిన పోలీసులు తమ విద్యుక్త ధర్మాన్ని పక్కనబెట్టి వ్యవహరిస్తున్నారు. అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్ లో వచ్చే వారి తిప్పలు వర్ణణాతీతంగా ఉంటున్నాయి. కొన్ని సమయాల్లో అంబులెన్స్ లోనే ప్రసవించిన దాఖలాలు ఉన్నాయంటే ఇక్కడి పరిస్థితి ఎలా ఉందో అర్థమవుతోంది.

### రోడ్డు ఆక్రమణ..

వరంగల్ హెడ్ పోస్టాఫీస్ నుంచి సీకేఎం ప్రసూతి అస్పత్రి వరకు ఉన్న ప్రధాన రహదారిని పూల దుకాణ దారులే కబ్జా చేశారని చెప్పవచ్చు. రోడ్డును సగానికి ఆక్రమించి అక్కడే విక్రయాలు కొనసాగిస్తున్నారు. ప్లాస్టిక్ కవర్లతో పందిళ్లు ఏర్పాటు చేసి పూలపై ఎండ పడకుండా చూసుకుంటున్నారు. సగం రోడ్డును పూలదుకాణాలు ఆక్రమిస్తే కొనుగోళ్లకోసం ద్విచక్రవాహనాలు, ఆటోలు, కార్లలో వచ్చే వారు అక్కడే తమ వాహనాలను పార్కింగ్ చేయడంతో ఈ ప్రాంతంలో నడక కూడా నరక యాతనగా మారుతోంది. కొన్ని పర్వదినాల్లో కనీసం కాలుపెట్టే ప్రదేశం కూడా ఉండదు.

### ఫొటోలు తీసేందుకే పరిమితమా..

వరంగల్ హెడ్ పోస్టాఫీస్ సెంటర్ లోని పూల దుకాణ దారులతో ట్రాఫిక్ పోలీసులకు మంచి దోస్తానా ఉందనే చెప్పవచ్చు. వాళ్లు రహదారిని సగానికిపైగా ఆక్రమించినా స్పందించేవారే కరువయ్యారు. అయితే పూల దుకాణ దారులు ఇచ్చే నెలవారి మామూళ్లకే ట్రాఫిక్ పోలీసులు ఫిదా అవుతున్నారన్న ఆరోపణలున్నాయి. అందుకే ఆ దారిన వెళ్లే గర్భిణులు, బాలింతల ఇబ్బందులను ఏ మాత్రం పట్టించుకోవడం లేదన్న ఫిర్యాదులున్నాయి. మరి కొందరైతే ఫొటోలు తీసి చలాన్లు పంపించడంలోనే తరిస్తున్నారు. వారు ట్రాఫిక్ సమస్యలను గాలికి వదిలి ఫొటో గ్రాఫర్ గా గుర్తింపుకోసమే ప్రయత్నిస్తున్నారు.

### శాశ్వత పరిష్కారం చూపాలి..

సీకేఎం ప్రసూతి ఆస్పత్రికి నిత్యం వైద్య సేవలకోసం వచ్చే వారికి ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా శాశ్వత పరిష్కారం చూపాలని నగర ప్రజలు కోరుతున్నారు. ఉన్నతాధికారులనుంచి అక్షింతలు పడినపుడు హంగామా చేయడం అనంతరం మిన్నకుండడం సరికాదంటున్నారు. రహదారిని ఆక్రమించే పూల దుకాణాలు, ఇతరులపై చట్ట రీత్యా చర్యలు తీసుకోవాలి. వారికి భారీగా జరిమాణాలు విధించాలి. పూల దుకాణాదారులు ఇచ్చే మామూళ్లకు ఆశపడితే ట్రాఫిక్ పోలీసులపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేక భావన ఏర్పడే ప్రమాదం ఉంది. ఇప్పటికైనా ఈ ప్రాంతంలోని ఆక్రమణలను తొలగించి ప్రసూతి ఆస్పత్రికి వచ్చే వారికి ట్రాఫిక్ కష్టాలు లేకుండా చూడాల్సిన బాధ్యత ఇక్కడ విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ పోలీసులపై ఉంది.



# అయ్యప్ప స్వామి కుటీరం సందర్శన

నాగమయ్య అయ్యప్ప స్వామి కుటీరాన్ని కేసముద్రం అయ్యప్ప స్వామి ఆలయం అర్చకులు బ్రహ్మశ్రీ విష్ణు నారాయణ్ పొట్టి గురుస్వామి గురువారం సందర్శించారు. నారాయణ్ పొట్టి గురుస్వామికి కుటీరం స్వాములు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నిర్వహించిన అయ్యప్ప పూజలో ఆయన పాల్గొన్నారు.

**–వరంగల్ వాయిస్, కరీమాబాద్**

# అమీనాబాద్ లో కలుపొద్దు

- వరంగల్ కలెక్టరేట్ ఎదుట ధర్నా
- కలెక్టర్ కు వినతి

**వరంగల్ వాయిస్, వరంగల్ :** వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలంలో రెండు వేల జనాభా ఉన్న పత్తి నాయక్ తండా గ్రామాన్ని అమీనాబాద్ గ్రామపంచాయతీలో కలుపొద్దంటూ సేవాలాల్ సేన, లంబాడి హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో గురువారం వరంగల్ కలెక్టరేట్ ఎదుట పెద్ద ఎత్తున ధర్నా చేశారు. డిసెంబర్ 31న గ్రామసభ పేరుతో పత్తి నాయక్ తండాను అమీనాబాద్ గ్రామపంచాయతీలో విలీనం చేసేందుకు స్పెషల్ ఆఫీసర్లతో సమావేశం చేయడంపై మండిపడుతున్నారు. మా గ్రామ పంచాయతీ మాకే ఉండాలంటూ డిమాండ్ చేశారు. గ్రామ పంచాయతీని అమీనాబాద్ లో కలపడం ద్వారా నష్టపోతామన్నారు. అనంతరం కలెక్టర్ సత్య శారదకు వినతిపత్రం అందజేశారు. హనుమకొండ, వరంగల్ జిల్లా అధ్యక్షులు కునుసోతు మురళి నాయక్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీల విలీనాన్ని మానుకోవాలని లేకపోతే పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ నాయక్, జిల్లా ఉపాధ్యక్షుడు మోహన్ నాయక్, సేవాలాల్ విద్యార్థి సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు వాంకుడోత్ అశోక్ నాయక్, సేవాలాల్ సేన జిల్లా నాయకులు ఇస్లావత్ వీరేందర్ నాయక్, అఖిల్ నాయక్, ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకట్ నాయక్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వాసు నాయక్, వరంగల్ జిల్లా అధ్యక్షులు జగన్ నాయక్, నర్సంపేట ఇంచార్జి శోభన్ నాయక్, సుభాష్ నాయక్, వేపచెట్టు తండా సర్పంచ్ వెంకన్న నాయక్ తో సేవాలాల్ సేన, లంబాడి హక్కుల పోరాట సమితి నాయకులు పాల్గొన్నారు.

# లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయండి

- బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే
- అధికారులతో కలిసి అభివృద్ధి పనుల క్షేత్రస్థాయి పరిశీలన

**వరంగల్ వాయిస్, వరంగల్ :** అభివృద్ధి పనుల్లో వేగం పెంచి లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే ఆదేశించారు. గురువారం బీడబ్ల్యూఎంసీ పరిధిలోని పలు ప్రాంతాల్లో అధికారులతో కలిసి స్మార్ట్ సిటీ పథకం కింద కొనసాగుతున్న అభివృద్ధి పనుల ప్రగతిని క్షేత్రస్థాయిలో కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా బాలసముద్రం, పోతన సెకండరీ ట్రాన్స్ఫ ర్టేషన్లను పరిశీలించి నిర్వహణ క్రమపద్ధతిలో జరగాలని, చెత్త సేకరణలో నగర ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పారిశుద్ధ్య వాహనాల నిర్వహణను క్రమంతప్పకుండా జరిగేలా నిత్యం పర్యవేక్షించాలని అధికారులకు సూచించారు. రాంపూర్ బయో మైనింగ్ లో కొనసాగుతున్న బయోమైనింగ్ పనులు రెండు నెలల్లోగా 100శాతం పూర్తిచేసి, ఆ స్థలాన్ని అప్పజెప్పాలని కాంట్రాక్టర్ ను కమిషనర్ ఆదేశించారు. నయీమ్ నగర్ బ్రిడ్జ్ వద్ద రిటైనింగ్ వాల్స్ పనుల పురోగతిని పరిశీలించి పనుల్లో వేగం పెంచి నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని అన్నారు. అదేవిధంగా క్రిస్టియన్ కాలనీలో నిర్మాణం కొనసాగుతున్న కమ్యూనిటీ హాల్ కమిషనర్ పరిశీలించి అట్టి పనులను త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. కమిషనర్ వెంట ఎస్ఈ ప్రవీణ్ చంద్ర, సీఎంహెచ్ఓ డాక్టర్ రాజిరెడ్డి, ఈఈ లు మహేందర్, సంతోష్ బాబు, స్మార్ట్ సిటీ పీఎంఈ భాస్కర్ రెడ్డి, ఏఈలు తదితరులు ఉన్నారు.




# పేదల పక్షాన పోరాడుతాం..

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** పేద ప్రజల పక్షాన ప్రభుత్వంపై పోరాడేందుకు బీఆర్ఎస్ లీగల్ సెల్ ముందుంటుందని మాజీ చీఫ్ విప్, హనుమకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. బాలసముద్రంలోని పార్టీ కార్యాలయంలో గురువారం ఆయన బీఆర్ఎస్ పార్టీ లీగల్ సెల్ నూతన సంవత్సర పోస్టర్, క్యాలెండర్ ను ఆవిష్కరించారు. అనంతరం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ఏడాది కాలంలో పార్టీని, పార్టీ శ్రేణుల్ని అక్రమ కేసుల నుంచి కాపాడడంలో బీఆర్ఎస్ లీగల్ సెల్ ఎంతో కృషి చేసిందన్నారు. పార్టీ శ్రేణులకు బీఆర్ఎస్ లీగల్ సెల్ అందుబాటులో ఉంటుందన్నారు. సమర్థవంతమైన అడ్వకేట్లు లీగల్ సెల్ ను ముందుండి నడపడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా లీగల్ సెల్ సభ్యులను వినయ్ భాస్కర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో లీగల్ సెల్ అధ్యక్షులు వినోద్ కుమార్, కమిటీ సభ్యులు శివరాజ్, జనార్దన్ గౌడ్, శ్రీరామ్ కిరణ్, రవి, వేణు పటేల్, శ్రీనివాస్ రెడ్డి పార్టీ నాయకులు పులి రజనీకాంత్, వెంకన్న, నయీముద్దీన్, వెంకటేశ్వర్లు, ఉడుతల సారంగపాణి, కుసుమ లక్ష్మీనారాయణ, జానకి రాములు, రమేష్, సుంచు కృష్ణ, రమేష్ పాల్గొన్నారు.

WARANGALVOICE
www.epaper.warangalvoice.net
www.warangalvoice.net

వరంగల్ వాయిస్ Evening Daily

GRATER WARANGAL
Hanamkonda | Mahabubabad | Jangaon | Dornakal
Bhupalapaly | Mulugu | Parakala | Narsampet
Station Ghanpur | Palakurthy | Waradannapet

గురువారం, జనవరి 02, 2025

# కుటుంబ కలహాలతో దంపతుల ఆత్మహత్యాయత్నం

**➲ భార్య మృతి, భర్త పరిస్థితి విషమం**

**వరంగల్ వాయిస్, డోర్నకల్ :** ఒకరినొకరు మనసుపడి ప్రేమించుకొని వివాహబంధంతో ఒక్కటయ్యారు. ఆ జంట.. కలకాలం కలిసుండాలనే కళ కోన్నాలకే కరిగిపోయి కట్నం కోరిక కుటుంబ కలహాలకు ఆజ్యం పోసింది. అమ్మాయి పుట్టినా ఆరని కట్నం, కుల వివక్ష వివాహిత అత్మహత్యకు దారి తీసింది. డోర్నకల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గొల్లచర్ల గ్రామంలో చోటు చేసుకున్న ఈ అమానవీయ ఘటన వివరాలు ఇలా ఉన్నాయి. మృతురాలి తల్లి, కుటుంబ సభ్యులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. డోర్నకల్ మండలం గొల్లచర్ల గ్రామానికి చెందిన అల్లకుంట చంటి గత మూడు సంవత్సరాల క్రితం అదే గ్రామానికి చెందిన బానోత్ ఉమ (20)ను ప్రేమ వివాహం చేసుకున్నాడు. వివాహ తర్వాత వారి దాంపత్య జీవితం కొంతకాలంగా సాఫీగా సాగి ఇరువురి ప్రేమకు గుర్తుగా ఓ అమ్మాయి జన్మించింది. ఇటీవల భార్యాభర్తల మధ్యలో గొడవలు జరుగుతున్నాయి. కలహాలపై గ్రామ పెద్దలు ఇద్దరి కుటుంబీకుల మధ్య పంచాయతీలు కూడా నిర్వహించారు. ఈ క్రమంలో చంటి, ఉమలు హైదరాబాద్, నల్గొండ వంటి ప్రదేశాలలో వెళ్లి జీవనం కొనసాగించి తిరిగి గొల్లచర్ల చేరుకున్నారు. అయితే ప్రేమ వివాహంతో తమ కొడుకుకు ఎటువంటి కట్నం తీసుకురాలేదని అత్త స్వప్న, మామ భద్రయ్య, ఆడపడుచు కావేరి వేధింపులకు గురిచేస్తూ కొట్టేవారని, అంతే కాకుండా విడాకులు చేసేందుకు పలుమార్లు ప్రయత్నం చేశారని ఉమ తల్లి పద్మ పేర్కొంది. ఈ క్రమంలో గత వారం రోజుల క్రితం భార్యాభర్తల మధ్య గొడవ జరగడంతో ఉమా తమ పుట్టింటికి తిరిగి వచ్చేసింది. దీంతో మనస్తాపానికి గురైన చంటి గత నెల 29న ఎలుకల మందు సేవించాడు. ఇది గమనించిన కుటుంబ సభ్యులు ఖమ్మంలోని అసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. భర్త ఎలకల మందు సేవించి ప్రాణాపాయస్థితిలో ఉన్నాడని తెలుసుకున్న ఉమ గత నెల 30న ఖమ్మం ఆసుపత్రికి చేరుకుంది. భర్తను కలిసేందుకు ప్రయత్నం చేసింది. నీ కారణంతోనే తన కోడుకు ఎలుకల మందు తాగాడని చంటి కుటుంబీకులు గోడవ చేయటంతో ఉమ కూడ ఎలుకల మందు సేవించి ఇంటికి తిరిగి వచ్చింది. ఉదయం కడుపులో తీవ్రమైన నొప్పి, వాంతులు కావటం గమనించిన ఉమ తల్లి పద్మ నిలతీయటంలో తాను ఎలుకల మన సేవించినట్లు తల్లికి చెప్పింది. దీంతో ఆమెను హుటాహుటిగా ఖమ్మం ఆసుపత్రి తరలించి చికిత్స అందించగా ఉమ పరిస్థితి విషమించి గురువారం ఉదయం మృతిచెందింది. ఉమ తల్లి పద్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.





## ఆర్థిక భారంతో మరో జంట...

**వరంగల్ వాయిస్, భూపాలపల్లి :** వారానికి రూ.200 ఫైనాన్స్ కిస్తీలు కట్టలేక ఇభార్య భర్తలు ఆత్మహత్య చేసుకొని ఇద్దరు పిల్లలను అనాథలను చేశారు. ఈ ఘటన స్థానిక మండలంలోని కమలాపూర్ గ్రామంలో జరిగింది. వివరాల్లోకి వెళితే బానోత్ దేవేందర్ (37), చందన (32) దంపతులు.. వ్యవసాయ కూలి పనులు చేసుకుంటూ జీవిస్తున్నారు. వీరికి ఇద్దరు కుమారులు రిషి (14), జశ్వంత్ (12) ఉన్నారు. గ్రామాల్లో కొంతమంది మహిళలను గ్రూపుగా ఏర్పరిచి, ప్రైవేటు ఫైనాన్స్ వ్యాపారులు రుణాలిస్తుంటారు. అయితే కొద్ది నెలల క్రితం చందన సభ్యురాలిగా ఉన్న సంఘం సభ్యులంతా కలిసి రూ.2.50 లక్షల వరకు అప్పు తీసుకున్నారు. దీనికి ప్రతి వారం రూ. 200 కిస్తీ కట్టాల్సి ఉంటుంది. కొన్నాళ్లు సక్రమంగానే చెల్లించినా.. భర్త, పిల్లలు అనారోగ్యాల బారిన పడడంతో చందన కొన్నాళ్లుగా చందన కిస్తీలు కట్టలేకపోయింది. దీనిపై ఫైనాన్స్ యజమాని ఒత్తిడి చేయడంతో భార్యాభర్తలు తీవ్ర మనోవేదనకు గురైన చందన డిసెంబరు 6న గడ్డి మందు తాగగా.. ఇరుగుపొరుగువారు ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. ఆమె పరిస్థితిపై ఆందోళనతో దేవేందర్ అదే నెల 20న ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ చందన మంగళవారం మృతిచెందింది.





# జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు

**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** టీజీఎస్ ఆర్టీసీ సంస్థ ఆదేశానుసారం డిపోలో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల కార్యక్రమం డిపో మేనేజర్ ఎం.శివప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇంచార్జి డీటీఓ జయపాల్ రెడ్డి, ఏఎంవీఐలు సాయి చరణ్, వెంకట్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా జయపాల్ రెడ్డి గారు మాట్లాడుతూ ఆర్టీసీ అనేది ఒక అత్యున్నత సంస్థ అని ప్రజల సంస్థ అని కొనియాడారు. డ్రైవర్లు ఎటువంటి ప్రమాదాలు లేకుండా డిఫెన్స్ డ్రైవింగ్ చేయాలని, వర్షాకాలం, చలికాలంలో జాగ్రత్తగా డ్రైవింగ్ చేయాలని, రోడ్డు సేఫ్టీ ముఖ్యమని ఆయన చెప్పారు. డిపో మేనేజర్ మాట్లాడుతూ డ్రైవర్ల స్కిల్ డ్రైవింగ్ వల్ల ఎటువంటి ప్రమాదాలు లేవని మున్ముందు కూడా ఎటువంటి ప్రమాదాలు లేకుండా డ్రైవింగ్ చేయాలని డ్రైవర్లకు



సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో టీఐ–2 శ్రీనివాస్, ఎంఎఫ్ పాపిరెడ్డి, ఆఫీస్ సిబ్బంది, సెక్యూరిటీ సిబ్బంది, ఉద్యోగస్తులు అందరూ

# రైతుల సంక్షేమమే సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యం

**◆ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు**

**వరంగల్ వాయిస్, గణపురం :** రైతన్నలను సంపన్నులను చేయడానికి కాంగ్రెస్ సర్కారు వ్యవసాయానికి పెద్దపీట వేసిందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సగర్వంగా అన్నారు. మండల కేంద్రంలోని రెండు చోట్లలో నిర్మించనున్న రెండు ఆయకట్టు రోడ్లకు గురువారం శంకుస్థాపన చేసి ఎమ్మెల్యే మాట్లాడారు. 2024–25 సంవత్సరం డీఎంఎఫ్టీ నిధులు రూ.10లక్షల(మొత్తం రూ.20 లక్షలు) రెండు ఆయకట్టు రోడ్లకు మంజూరు చేశానని తెలిపారు. రైతులు తమ వ్యవసాయ పనులకు తమ ఎడ్లు నాగళంలతో పొలాలకు వెళ్లడానికి అలాగే ఎరువులు పంటల చేరవేతకు రోడ్లు లేక ఇబ్బందులు అవుతున్నాయని ఆయకట్టు రోడ్లు నిర్మించాలని పలువురు రైతులు తనను కోరారని చెప్పారు. వారి కోరిక మేరకు గణపురంలోని ఆర్ అండ్ బీ రోడ్డు నుంచి గొలుసు తోట వరకు ఒక రోడ్డును అలాగే చర్లపల్లి వారి మోరీలు( కోట కాలువ) నుంచి లబ్బ బండ వాగు వరకు గత సీసీ



రోడ్లను కంటిన్యూ చేస్తూ మరొక రోడ్డును నిర్మించి ఆయకట్టు రైతులకు ఎంతో సౌకర్యం కలిగిస్తున్నట్లు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు వివరించారు. ఇందుకు ఎమ్మెల్యే జీఎస్ఆర్ కు ఆయకట్టు రైతు ప్రముఖులు ఎండీ చోటే మియా, వి.నారాయణ తదితరులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు రేపాక రాజేందర్, నాయకులు ఎం.శివశంకర్, వి.భువన సుందర్, వి.అశోక్, కె.శ్రీనివాస్, కె.కుమార్, బి.రాజమౌళి, ఓ.కృష్ణ పాల్గొన్నారు.

# 4న కేయూలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**వరంగల్ వాయిస్, కేయూ :** కాకతీయ విశ్వవిద్యాలయ మహిళా ఇంజినీరింగ్ కళాశాల పూర్వ విద్యార్థుల సమ్మేళనం జనవరి 4న కేయూ మహిళా ఇంజినీరింగ్ కళాశాల సెమినార్ హాల్ లో నిర్వహిస్తున్నట్టు ప్రిన్సిపాల్ డాక్టర్ కె.భిక్షాలు ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో భాగంగా దీనికి సంబంధించిన గోడపత్రికను వైస్ ఛాన్సలర్ ఆచార్య కె.ప్రతాప్ రెడ్డితో కలిసి ఆవిష్కరించారు. 2017 నుంచి 2024 వరకు బీటెక్ పూర్తి చేసిన విద్యార్థినులు ఈ సమ్మేళనంలో పాల్గొనవచ్చని, ప్రిన్సిపాల్ డాక్టర్ కె.భిక్షాలు అధ్యక్షతన జరుగు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైస్ ఛాన్సలర్ ఆచార్య కె.ప్రతాప్ రెడ్డి, గౌరవ అతిథిగా రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి, అకాడమిక్ కోఆర్డినేటర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి, కన్వీనర్ పీవీ వైష్ణవి విచ్చేస్తారని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# డిగ్రీ పరీక్షా ఫలితాలు విడుదల



**వరంగల్ వాయిస్, కేయూ :** డిసెంబర్ నెలలో నిర్వహించిన పింగిలి కాలేజీ డిగ్రీ మొదటి సెమిస్టర్ పరీక్షా ఫలితాలను విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ కార్యాలయం లో వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి, పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య రాజేందర్ విడుదల చేసినట్లు కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ జి.సుహాసిని గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అదనపు పరిక్షల నియంత్రణ అధికారులు డాక్టర్ కే. శ్రీనివాస్, డాక్టర్ పి.రాజి రెడ్డి, ఐ.క్యు.ఎ.సీ కోఆర్డినేటర్ డాక్టర్ డి.సురేష్ బాబు, అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్అరుణ పాల్గొన్నారు.

# బీసీటీయూ వరంగల్ జిల్లా అధ్యక్షుడిగా పెరుమాండ్ల సాంబమూర్తి



**వరంగల్ వాయిస్, కాజీపేట :** స్థానిక ఫాతిమా నగర్ కు చెందిన పెరుమాండ్ల సాంబమూర్తి బీసీటీయూ వరంగల్ జిల్లా అధ్యక్షుడిగా నియమితులైనారు. ఈ మేరకు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడైన జాజుల శ్రీనివాస్ గౌడ్ ఈ నియామక ఉత్తర్వులను సాంబమూర్తికి అందించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ బీసీ సంక్షేమ సంఘం అనుబంధ సంఘమైన బీసీ టీచర్స్ యూనియన్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడిగా వరంగల్ నగరంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల రైల్వే గేట్ లో సోషల్ స్టడీస్ స్కూల్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న పెరుమాండ్ల సాంబమూర్తి సేవలందించారని తెలిపారు. బీసీలకు రాజ్యాధికారమే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. అంతకుముందు సాంబమూర్తి మాట్లాడుతూ వరంగల్ జిల్లా బీసీటీయూ అధ్యక్షుడుగా నియమించిన జాతీయ అధ్యక్షులైన జాజుల శ్రీనివాస్ గౌడ్ కు, బీసీటీయూ నేతలైన తాళ్లపల్లి సురేష్, సుంకరి శ్రీనివాస్ రావు, ఇతర నేతలకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ప్రకటించారు. అనంతరం సాంబమూర్తిని పలువురు అభినందించారు

# ఆలయానికి బీరువా బహుకరణ

**వరంగల్ వాయిస్, గణపురం :** మండలంలోని చెల్పూరులోని శ్రీ సాంబశివ దేవాలయానికి బుధవారం కోమాకుల గంగరాజు–స్రవంతి దంపతులు బీరువా బహూకరించారు. ఈ సందర్భంగా అర్చకులు హరి రఘు కుమార్ సాయిలు దాతలతో స్వామివారికి పూజలు చేయించి వారికి తీర్థప్రసాదాలు అందించి సాంబశివ స్వామి కృపకు వారు పాత్రులు కావాలని ఆశీర్వదించారు.



ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ రామదాసు ప్రభాకర్, మాజీ సర్పంచ్ కొత్త వెంకటేశ్వర్లు, మాజీ చైర్మన్ ఐతు రమేష్, ఆలయ కమిటీ సభ్యులు అడ్డూరి శ్రీధర్ రావు, ఎల్లంకి శివశంకర్ పాల్గొన్నారు.

# బత్తిని మొగిలయ్య గౌడ్ స్ఫూర్తితో బీసీల పోరాటం

## ◆ కుడికాల భాస్కర్



**వరంగల్ వాయిస్, ఖిలా వరంగల్ :** భారత స్వాతంత్ర్య పోరాటంలో ముందుండి పోరాడిన బీసీ బిడ్డ బత్తిని మొగిలయ్య గౌడ్ జయంతి వేడుకలు బీసీ ఆజాది యూత్ ఫెడరేషన్ ఉమ్మడి జిల్లా ఇంచార్జి జినుకల లక్ష్మణ్ రావు, వరంగల్ జిల్లా అధ్యక్షులు గజవెల్లి మనోహర్ ఆధ్వర్యంలో గురువారం వరంగల్ కాకతీయ తూర్పు కోటలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యనిర్వహక అధ్యక్షులు కుడికాల భాస్కర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వ్యసబట్టు మధుసూదన్ రాజు, గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బొనగని యాదగిరి గౌడ్ లు మాట్లాడుతూ వీరోచిత పోరాటం చేసిన బత్తిని మొగిలయ్య గౌడ్ కు బీసీ ఆజాద్ యూత్ ఫెడరేషన్ తరపున 107వ జయంతి పురస్కరించుకొని ఘన నివాళి అర్పిస్తున్నామని తెలిపారు. బత్తిని మొగిలయ్య గౌడ్ తన కులవృత్తి అయిన కల్లుగీతను చేసే పేదవాడు అయిన ఉద్యమ స్ఫూర్తితో 1946 ఆగస్టు 11 ఆదివారం ఉదయం ఏడు గంటలకు జెండా ఎగురవేయడానికి వచ్చిన కాంగ్రెస్ నాయకులు కార్యక్రమంలో భూపతి కృష్ణమూర్తి, హైగ్రీవ చారి, బత్తిని సోదరులు కలిసి కార్యక్రమాన్ని నిర్వహించారని తెలిపారు. హయగ్రీవ చారి జెండా ఎగురవేయగా పిల్లలు, పెద్దలు జై కొడుతుండగా త్రివర్ణ పతాకం రెపరెపలాడిందని గుర్తు చేశారు. ఆయన స్ఫూర్తితో నేటి బీసీల పోరాటాన్ని బలోపేతం చేస్తామని, ఆయన స్ఫూర్తితో ఉద్యమాలు ముందుకు తీసుకుపోతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ ఆజాది యూత్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యనిర్వహక అధ్యక్షులు కుడికాల భాస్కర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వ్యసబట్టు మధుసూదన్ రాజు, గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బోనగాని యాదగిరి గౌడ్, ఉమ్మడి జిల్లా ఇంచార్జీ జినుకల లక్ష్మణ్ రావు, వరంగల్ జిల్లా అధ్యక్షులు గజవెల్లి మనోహర్, బీసీ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి దొడ్డిపల్లి రఘుపతి, నంద గోపాల్, ఉదయ్ కుమార్, సతీష్, గట్టు నరేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## దుబ్బపల్లి బీజేపీ శాఖ బూత్ కమిటీ ఏర్పాటు



**వరంగల్ వాయిస్, గణపురం :** మండలంలోని చెల్పూర్ గ్రామపంచాయతీ పరిధి దుబ్బపల్లి బీజేపీ శాఖ బూత్ కమిటీ బుధవారం ఏర్పాటైంది. అధ్యక్షులుగా గాజుల జశ్వంత్, ఉపాధ్యక్షుడిగా రేగళ్ల సిద్దు తదితరులు నియామకమయ్యారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర కన్వీనర్ దుప్పటి భద్రయ్య, మండల బీజేపీ మాజీ అధ్యక్షుడు జె.సాంబయ్య, నాయకులు జె.శివ, కె.రమేష్, ఎం.కుమార్, బి.సతీష్, బి.భారతి, సంపత్, ఆర్.సమ్మయ్య, బి.రాజశేఖర్, మంద మహేష్, మాదాసు మొగిలి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ఎంపీ కవిత జన్మదిన వేడుకలు



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** జిల్లా కేంద్రంలో మాజీ ఎంపీ, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు మాలోత్ కవిత జన్మదిన వేడుకలు పార్టీ శ్రేణులు అట్టహాసంగా నిర్వహించారు. ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు కేక్ కట్ చేసి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ నూతన సంవత్సర జనవరి 1న సంబరాలు జరుపుకుంటున్న వేలాది మంది కవిత జన్మదిన వేడుకలు జరుపుకోవడం అభినందనీయమని, అభివృద్ధికి మాజీ ఎంపీ కవిత సేవలు మరువలేనివన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రజాభిమానం చూరగొన్న నేతగా అన్ని వర్గాల ప్రజల మన్ననలు పొందుతున్నారని, రాజకీయంగా ఆమె మరిన్ని పదవులు పొందాలని ఆకాంక్షించారు. ఈ జన్మ దిన వేడుకల్లో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## టీఎస్ యూటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ



**వరంగల్ వాయిస్, పర్వతగిరి :** టీఎస్ యూటీఎఫ్ మండల శాఖ అధ్యక్షుడు ఓరుగంటి సంపత్ ఆధ్వర్యంలో గురువారం పర్వతగిరి ప్రభుత్వ పాఠశాలలో 2025 క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంఘాన్ని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ లింగారెడ్డి, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రమేష్ బాబు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పీఆర్టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ



**వరంగల్ వాయిస్, పర్వతగిరి :** పర్వతగిరి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పీఆర్టీయూ 2025 క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు. అనంతరం పీఆర్టీయూ మండల అధ్యక్షులు భూక్య రాములు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సంక్షేమం కోసం సంఘం చేసిన కృషిని ప్రస్తావించారు. కీలక జీవోలను సాధించిన ఘనత పీఆర్టీయూ టీఎస్‌కే చెందుతుందన్నారు. ఎంపీడీఓ మాలోత్ శంకర్ నాయక్, ఎంపీఓ పాక శ్రీనివాస్, ఎంఈఓ లింగా రెడ్డి, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రమేష్ బాబు, ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు.

## బీజేపీ మండల అధ్యక్షుల ఎన్నికపై కసరత్తు



**వరంగల్ వాయిస్, దామెర :** మండల ముఖ్య నాయకుల సమావేశం ఎన్నికల రిటర్నింగ్ అధికారి కాచం గురు ప్రసాద్ నేతృత్వంలో గురువారం నిర్వహించారు. మండల అధ్యక్షుల ఎన్నిక కోసం ఆశావాహుల నుంచి అప్లికేషన్లు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కొండి జితేందర్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ కోసం పూర్తి సమయం ఇవ్వాలని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీని బలపరచడం కోసం కార్యకర్తలు సమయాన్ని కేటాయించి మండలంలో పార్టీని పటిష్ట పరచాలని కోరారు. ఎవరూ అధ్యక్షులైన అందరూ కలిసికట్టుగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పరకాల నియోజకవర్గ కో కన్వీనర్ మాదారపు రతన్ కుమార్, మండల అధ్యక్షులు జంగిలి నాగరాజు, మండల ప్రధాన కార్యదర్శి వేల్పుల రాజ్ కుమార్, కిసాన్ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి గంకిడి బుచ్చిరెడ్డి, ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పిట్టల రమేష్, బీజేవైఎం మండల అధ్యక్షులు కొట్టే రమేష్, మండలంలోని శక్తి కేంద్ర ఇంచార్జిలు, బూత్ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## డోర్నకల్ లో పద్మావతి ట్రైన్ హాల్టింగ్ కల్పించాలి

### బండి సంజయ్ కి లఖ్కన్ వ్యాస్ వినతి



**వరంగల్ వాయిస్, డోర్నకల్ :** డోర్నకల్ రైల్వే జంక్షన్ నుంచి తిరుపతి వెళ్లేందుకు పద్మావతి ట్రైన్ హాల్ట్ కల్పించాలని బీజేపీ పట్టణ నాయకులు లఖ్కన్ వ్యాస్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా హోం శాఖ సహాయ మంత్రి, భాజపా రాష్ట్ర మాజీ అధ్యక్షుడు బండి సంజయ్ ను కలిసి ఇక్కడి పరిస్థితులను వినతి పత్రం ద్వారా అందించారు. డోర్నకల్ చూట్టు ప్రక్కల గ్రామాల నుంచి తిరుపతి వెళ్లేందుకు కేవలం కృష్ణ ఎక్స్ప్రెస్ రైలు మాత్రమే ఉన్నదని, మరో రైలు ఎక్కాలంటే ఖమ్మం వెళ్లవలసి వస్తుందని వివరించారు. ప్రత్యామాయ్యంగా మరో రైలు పద్మావతి హాల్ట్ కల్పిస్తే రైలు ప్రయాణికులు సౌకర్యంగా ఉంటుందని తెలిపారు. దీనిపై సానుకూం వ్యక్తం చేసిన బండి సంజయ్ రైల్వే మంత్రి కి లేఖ లేఖ రాశారు. డోర్నకల్ లో పద్మావతి హాల్ట్ కల్పించేందుకు సాధ్యాసాద్యాలు పరిశీలించి చర్యలు తీసుకోవాలని రైల్వేమంత్రిని బండి కోరారు.

# విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి



**వరంగల్ వాయిస్, తొర్రూరు:** టీచర్స్ క్లబ్ ఆధ్వర్యంలో పూర్వ గవర్నర్ డాక్టర్ కన్నా పరశురాములు జన్మదిన సేవా కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమానికి జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రవీందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరైయారు. లయన్స్ క్లబ్ పూర్వ జిల్లా గవర్నర్ లయన్ కన్నా పరశురాములు జన్మదిన సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూర్ టీచర్స్ ఆధ్వర్యంలో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ముందుగా కన్నా పరుశురాములు జన్మదినం సందర్భంగా ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి, జడ్పీహెచ్ఎస్ నరసింహుల పేటలో పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేశారు. ఈ సందర్భంగా టీచర్స్ క్లబ్ అధ్యక్షులు చింతల సురేష్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా విద్యాశాఖ అధికారి ఏ.రవీందర్ రెడ్డి మాట్లాడుతూ సేవే పరమావధిగా ప్రభుత్వ పాఠశాలలోని పిల్లలకు అవసరమైనటువంటి స్టడీ మెటీరియల్ సామాగ్రిని అందిస్తున్నటువంటి టీచర్స్ క్లబ్ సేవలను కొనియాడారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని, తల్లిదండ్రులకు గురువులకు మంచి పేరు తీసుకురావాలని, పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. పదో తరగతి పరీక్షలపై ఉపాధ్యాయులకు, విద్యార్థులకు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. క్లబ్ అధ్యక్షులు సురేష్ మాట్లాడుతూ ఇప్పటికే టీచర్స్ క్లబ్ ఆధ్వర్యంలో వివిధ పాఠశాలలో స్టడీ మెటీరియల్ అందజేశామని నేడు పుట్టినరోజు జరుపుకుంటున్న పూర్వ జిల్లా గవర్నర్ కన్నా పరుశురాములు జన్మదిన సందర్భంగా సేవా కార్యక్రమాలు నిర్వహించుకోవడం మాకు అత్యంత ఆనందదాయకమని వారు ఆ భగవంతుడు ఆశీస్సులతో నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఆనందంగా జీవించాలని భగవంతుని కోరారు. ఈ కార్యక్రమంలో అతిథిగా విచ్చేసిన తొర్రూరు మండల విద్యాశాఖ అధికారి మహంకాళి బుచ్చయ్య మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి పరీక్షలు మంచి మార్కులు సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ నరసింహులపేట ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామ్మోహన్ మాట్లాడుతూ టీచర్స్ క్లబ్ వారు తమ పాఠశాలలో చదువుతున్న పదోతరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందించడం అభినందనీయమన్నారు. ఈ సేవా కార్యక్రమాలలో టీచర్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి వెలిదే సురేష్, కోశాధికారి ఎద్దు వెంకన్న, పూర్వ అధ్యక్షులు రాయపెల్లి యాకయ్య, క్లబ్ ప్రతినిధులు చింతరామయ్య, హంగర్ రిలీఫ్ చైర్మన్ తోట రమేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

WARANGALVOICE
www.epaper.warangalvoice.net
www.warangalvoice.net
వరంగల్ వాయిస్ Evening Daily
GRATER WARANGAL
Hanamkonda | Mahabubabad | Jangaon | Dornakal
Bhupalapaly | Mulugu | Parakala | Narsampet
Station Ghanpur | Palakurthy | Waradannapet
గురువారం, జనవరి 02, 2025

# పోరాట యోధుడు బత్తిని మొగిలయ్య గౌడ్



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** నిజాం నిరంకుశత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేసి వీరమరణం పొందిన బహుజన వీరుడు బత్తిని మొగిలయ్య గౌడ్ అని ముంజాల రాజేందర్ గౌడ్ అన్నారు. గురువారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో గౌడ జన హక్కుల పోరాట సమితి, మోకు దెబ్బ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు, మహాత్మా జ్యోతి బా పూలె నేషనల్ అవార్డు గ్రహీత, తెలంగాణ ఉద్యమ కారుడు,బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర కార్యదర్శి ముంజాల రాజేందర్ గౌడ్ ఆధ్వర్యంలో బత్తిని మొగిలయ్య గౌడ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించి, నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం జేఏసీ కన్వీనర్ సమ్మెట వెంకన్న గౌడ్, తెలంగాణ గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు జెరిపోతుల వెంకన్న గౌడ్, బీసీ రాజ్యాధికార సమితి జిల్లా అధ్యక్షుడు గండి వీరేందర్ గౌడ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముంజాల రాజేందర్ గౌడ్ మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ఉద్యమం చేసి వీరమరణం పొందిన పోరాటయోధుడు బత్తిని మొగిలయ్య గౌడ్ అని కొనియాడారు. ఆయన స్ఫూర్తితో బహుజనుల పోరాటాన్ని బలోపేతం చేస్తామని, ఆయన స్ఫూర్తితో ఉద్యమాలు ముందుకు తీసుకుపోతామన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ జన హక్కుల పోరాట సమితి, మోకు దెబ్బ అధికార ప్రతినిధి లింగాల వీరబాద్రం గౌడ్, ప్రధాన కార్యదర్శి బూడిగే భద్రసేన గౌడ్, కార్యదర్శి, గడ్డం సమ్మయ్య గౌడ్, గౌరవ అధ్యక్షులు మద్యల శ్రీనివాస్ గౌడ్, బీసీ రాజ్యాధికార సమితి మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు గండి వీరేందర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి కొడుపుగంటి శ్రీధర్, జిల్లా కార్యదర్శి రమణ బోయిన వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## అన్నదానం సేవా గుణానికి తార్కాణం



**వరంగల్ వాయిస్, స్టేషన్ ఘనపూర్ :** ఆకలితో ఉన్నవారికి అవసర సమయంలో అన్న ప్రసాద వితరణ చేయడం సేవా గుణానికి తార్కాణమని లయన్స్ ఇంటర్నేషనల్ పూర్వ జిల్లా గవర్నర్ లయన్ కన్నా పరశురాములు అన్నారు. లయన్స్ క్లబ్ స్టేషన్ ఘనపూర్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. క్లబ్ అధ్యక్షుడు లయన్ అంబటి కిషన్ రాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కన్నా పరశురాములు మాట్లాడుతూ తన పుట్టినరోజు సందర్భంగా అన్నప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టడం అభినందనీయమని క్లబ్ అధ్యక్షుడు అంబటి కిషన్ రాజు టీం సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. మాజీ గవర్నర్ కన్నా పరశురాములు 72వ పుట్టినరోజు సందర్భంగా ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో ఘనపూర్ కు చెందిన పూర్వ జిల్లా గవర్నర్ కొత్తపల్లి జాన్ బన్నీ, జిల్లా విస్తరణ విభాగం కోఆర్డినేటర్ పుట్ట హరి కిషన్ రెడ్డి, జిల్లా నాయకులు అల్లాడి ప్రభాకర్ రావు, గుండేటి సంపత్, గన్ను రమేష్ తదితరులు పాల్గొని ఖాన్లకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ పూర్వ అధ్యక్షుడు ఆమంచ మధుసూదన్, గోలి శ్రీనివాస్, క్లబ్ కార్యదర్శి లయన్ విజయ్, కోశాధికారి లయన్ వేంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ మహాసభ పోస్టర్ల ఆవిష్కరణ




**వరంగల్ వాయిస్, హనుమకొండ :** సావిత్రిబాయి పూలే 194వ జయంతి సందర్భంగా కామారెడ్డి డిక్లరేషన్ అమలు, స్థానిక సంస్థల్లో 42శాతం తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో జనవరి 3, 2025, ఇందిరా పార్క్ హైదరాబాద్ ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు నిర్వహించదలచిన బీసీ మహాసభ విజయవంతం చేయాలని కోరుతూ కాకతీయ విశ్వవిద్యాలయ లైబ్రరీ ముందు బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో ఇంచార్జి జెట్టి రాజేందర్ అధ్యక్షతన పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, బీసీ రాష్ట్ర నేత కత్తెరపల్లి దామోదర్ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమానికి హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్ తక్షణమే అమలు చేయాలని, అమలు చేసేంత వరకు కవితక్క ఆధ్వర్యంలో మరో మహా ఉద్యమానికి శ్రీకారం చుట్టబోతున్నామని తెలంగాణలో ఉన్న యావత్ బీసీలను ఏకం చేస్తూ అతిపెద్ద బీసీ మహాసభ నిర్వహిస్తున్నామని ఈ సభకు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బలహీన వర్గాలకు సంబంధించిన యువత హాజరుకావాలని ఆయన పిలుపునిచ్చారు.

# ఉపాధ్యాయ పండిత పరిషత్ జిల్లా శాఖ కమిటీ ఎన్నిక

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ హనుమకొండ జిల్లా శాఖ ఎన్నికలు గురువారం సాయంత్రం నిర్వహించారు. ఈ ఎన్నికలకు రాష్ట్ర అధ్యక్షులు ఎండీ అబ్దుల్లా ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ ఎన్నికల పరిశీలకులుగా కె.రాజ మహేందర్, ఎన్. భిక్షపతి, ఎండీ నజీరుద్దీన్, వనపర్తి గంగాధర్ వ్యవహరించారు. ఈ ఎన్నికల సమావేశాన్ని ఉద్దేశించి రాష్ట్ర అధ్యక్షులు ఎండీ అబ్దుల్లా మాట్లాడుతూ రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ చేసిన కృషి ఫలితంగానే భాషా పండితులు, స్కూల్ అసిస్టెంట్ భాషోపాధ్యాయులుగా పదోన్నతి పొందారని చేసిన కృషిని వివరించారు. అదేవిధంగా రాష్ట్రంలో మిగిలిన 683 భాషా పండితులు అధైర్యపడవద్దని వారి కోసం కూడా సంఘం నిరంతరం కృషి చేస్తుందని వివరించారు. అదేవిధంగా ప్రభుత్వంపై ఒత్తిడి పెంచి ఆక్ట 01/ 2005 నీ రద్దు చేపిస్తామని సభాముఖంగా హామీ ఇచ్చారు. భాషా పండితులు, స్కూల్ అసిస్టెంట్ భాషలు అందరు మన మాతృ సంఘంలోనే ఉండాలని, సంఘ పటిష్టతకు కృషి చేయాలని కోరారు. ఆ తర్వాత రాష్ట్ర ఎన్నికల పరిశీలకులు హనుమకొండ జిల్లా శాఖ ఎన్నికలను నిర్వహించారు. రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ హనుమకొండ జిల్లా శాఖ అధ్యక్షుగా ఎఫ్.ఎస్ అలీ, ప్రధాన కార్యదర్శిగా అల్లం నర్సయ్య, కోశాధికారిగా మంజులాల్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. తదుపరి కార్యవర్గాన్ని జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ప్రకటించారు. జిల్లా గౌరవ అధ్యక్షుడిగా కె.రాజమహేందర్, జిల్లా గౌరవ సలహాదారులుగా శేషం రామచంద్ర మూర్తి, సహాధ్యక్షులుగా బత్తిని




వేణుగోపాల్, మహిళా ఉపాధ్యక్షురాలిగా వాణిశ్రీ, ఉపాధ్యక్షులుగా డి.వేణుగోపాల్, ఎండీ సుభాని, ముద్దసాని శ్రీనివాస్, సహాయ కార్యదర్శులుగా ఠాకూర్ ఇందిరా, ఎండీ అజీముద్దీన్, షేఖ్ దావూద్, ఎం.విజయ్ కుమార్, రాష్ట్ర ప్రతినిధులుగా గుంటి విష్ణుమూర్తి, కార్యవర్గ సభ్యులుగా టి.సురేష్ ను నియమించారు. ఈ కార్యక్రమం తర్వాత రాష్ట్ర సహధ్యక్షులు నూతనంగా ఎన్నుకోబడిన కమిటీతో ప్రమాణ స్వీకారం

## మిరపలో మార్గో పవర్ వాడకంతో రైతుల సంతోషం



**వరంగల్ వాయిస్, రేగొండ :** ప్రగతి అగ్రిసైన్స్ వారి ఆధ్వర్యంలో గురువారం రేగొండ మండలం పొనగల్లు గ్రామంలో మార్గో పవర్ రెండు డోసులు వాడిన రైతు గాదం కుమార్ మిరప పంటను శ్యామ్ నగర్, కర్క పెల్లి, పొనగల్లు గ్రామ రైతులు క్షేత్ర స్థాయిలో సందర్శించారు. మిరుపలో మార్గో పవర్ మందు వాడితే ఎలా ఉంటుంది, వాడని చేనులు ఎలా ఉన్నాయని రైతులందరూ పరిశీలించారు. వాడిన చేను పూతలతో మంచిగా ఉంది, వాడని పక్క తోటలు మాడిపోయి ఉన్నాయి, ఈ విషయాన్ని అక్కడికి వచ్చిన రైతులందరూ గమనించి మార్గో పవర్ మందు పనితనం చూశారు. ఎన్ని మందులు కొట్టిన తోటలలో నల్లి పోకుండా ఉండడం మార్గో పవర్ వాడకంతో నల్లిపోయి పూతలు రావడంతో వచ్చిన రైతులు అంతా సంతోషం వెలిబుచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రగతి అగ్రిసైన్స్ డైరెక్టర్, భూపాలపల్లి జిల్లా వ్యవసాయ సంక్షేమ సంఘం అధ్యక్షులు సిరికొండ తిరుపతిరావు, కంపెనీ ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

## టీఎస్ యూటీఎఫ్ డైరీ ఆవిష్కరణ




**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ 2025 డైరీ, క్యాలెండర్ ను ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రవీందర్ రావు మాట్లాడుతూ టీఎస్ యూటీఎఫ్ డైరీ, అధ్యాపక దర్శిని ఉపాధ్యాయులకు, ఉద్యోగులకు చాలా ఉపయోగకరంగా ఉందన్నారు. ఉపాధ్యాయుల, విద్యారంగా సమస్యల పరిష్కారంలో యూటీఎఫ్ రాజీలేని పోరాటాలు చేస్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలను పరిరక్షించుకోవడంలో యూటీఎఫ్ ముందుండాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి సామ మల్లారెడ్డి, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఏ మురళీకృష్ణ, ఎస్కె యాకూబ్, జిల్లా ఉపాధ్యక్షులు ఎన్ స్వప్న, కార్యదర్శులు పి.మంజుల, బి.భద్రునాయక్, డి.హుస్సేన్, బి.హరినాయక్, మండలాల బాధ్యులు ఎం.కుమార్, కె.రాజశేఖర్, ఎం.ప్రవీణ్ కుమార్, రహమాన్, రమ్య, శ్రీనివాస్, ఇమామ్, సునీత, సోమేశ్వర్, రాంబాబు, రాజయ్య, భాస్కర్, బాబు, సత్తర్, వీరన్న, అష్మాత్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్ప పటం పూజ



**వరంగల్ వాయిస్, శాయంపేట :** మండల కేంద్రంలోని లెక్కల ప్రకాశ్ రెడ్డి ఫామ్ హౌస్ లో గురువారం శ్రీ మత్స్యగిరి స్వామి దేవాలయ చైర్మన్ గురు స్వామి సామల భిక్షపతి ఆధ్వర్యంలో అయ్యప్ప పటం పూజను ఘనంగా నిర్వహించారు. అయ్యప్ప స్వామి పూజను వేదమంత్రాల మధ్య వినాయకుడు కుమారస్వామి లక్ష్మీదేవి అయ్యప్ప స్వామి అష్టోత్తరాలతో శరణు ఘోషతో అయ్యప్ప పూజలు ఘనంగా నిర్వహించారు. అనంతరం అయ్యప్ప స్వాములకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ పూజ కార్యక్రమంలో స్వాములు మార్త సుభాష్, దిద్ది రమేష్, కందగట్ల రమేష్, బొల్లపల్లి సదానందం, కొప్పుల శ్రీధర్ రెడ్డి, గట్టు కిషన్ మార్త, సుమన్, గోరంతల ప్రశాంత్, దోర్నాల రాజు, బాబురావు, బాసాని మల్లికార్జున్, బాలకృష్ణ, వినుకొండ రాజ్ కుమార్, ఉమాశంకర్, లోకల్ బోయిన కుమారస్వామి, కోమటి రవి, కమల్, శ్రీకాంత్, మాధవ చంటి, హరిబాబు, భక్తులు పాల్గొన్నారు.

## వైభవంగా అయ్యప్ప ఆలయ వార్షికోత్సవం

**కనుల విందుగా మహా పడిపూజ**

**శరణు ఘోషతో దద్దరిల్లిన ఆలయ ప్రాంగణం**



**వరంగల్ వాయిస్, పరకాల :** పట్టణంలోని హరి హరపుత్ర అయ్యప్ప స్వామి ఆలయంలో 13వ వార్షికోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. అయ్యప్ప స్వాములు భక్తి పారవశ్యంతో భజనలు చేస్తూ స్వామికి మహా పడిపూజ నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు మాణిక్యం బాపూరావు గురుస్వామి ఆధ్వర్యంలో అఖిల్ శర్మ, దత్తు అర్చకులతో పరకాల పట్టణానికి చెందిన కానుగుల గోపీనాథ్ దంపతులు మహా పడిపూజ నిర్వహించారు. పరకాల పట్టణ చుట్టుపక్కల మండలం నుంచి అయ్యప్ప స్వాములు భారీగా చేరుకొని భజన చేస్తూ భక్తి పారవశంతో మునిగి తేలారు. అయ్యప్ప స్వాములు స్వామియే శరణమయ్యప్ప అంటూ శరణు ఘోషతో ఆలయ ప్రాంగణం ప్రతిధ్వనించింది. పూజ అనంతరం అయ్యప్ప స్వాములకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతి, బీజేపీ కాంటెస్టేట్ ఎమ్మెల్యే డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు, పరకాల పట్టణ మాజీ సర్పంచ్ సిరంగి సతీష్ కుమార్, ఆలయ చైర్మన్ సాయిని దేశపతి, అయ్యప్ప స్వాములు దంచనాల రాజు, చాట్ల రజినీకాంత్, ఎండిగ శ్రీనివాస్, శనిగిరం శ్రీనివాస్, సంఘ పురుషోత్తం, ఎదుల రమేష్, ఐలీ విజయ్, కుక్కల విజయ్ కుమార్, వీర్ల విజయ్, సనత్ కుమార్ పటేల్, మడికొండ సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ సహకార సంఘాలపై వర్క్ షాప్



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** ఐడీఓసీలోని ప్రధాన సమావేశ మందిరంలో గురువారం జిల్లా సహకార అధికారి ఎన్ వెంకటేశ్వర్లు అధ్యక్షతన జిల్లాలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల పునర్విభజన అంశంపై వర్క్ షాప్ నిర్వహించారు. ఈ సమావేశానికి వివిధ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల అధ్యక్షులు, వారి పాలక వర్గ సభ్యులు, వివిధ అనుబంధ శాఖల జిల్లా అధికారులు, జిల్లా సహకార శాఖ అధికారులు, డీసీసీబీ బ్రాంచ్ మేనేజర్లు, డీసీసీబీ ఏజీఎం హాజరై ప్యాక్స్ పునర్విభజన అంశంపై సలహాలు, సూచనలు ఇచ్చారు. ఈ సలహాలు, సూచనలు గౌరవ డైరెక్టర్ ఫర్ కో-ఆపరేషన్, రిజిస్ట్రార్ ఫర్ కోఆపరేటివ్ సొసైటీస్ హైదరాబాద్ వారికి నివేదించడం జరుగుతుందని జిల్లా సహకార అధికారి మహబూబాబాద్ తెలియజేశారు.

## ఆదర్శ కాలనీ క్యాలెండర్ ఆవిష్కరణ



**వరంగల్ వాయిస్, నయీమ్ నగర్ :** హనుమకొండ 53వ డివిజన్ లోని ఆదర్శ కాలనీ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో గురువారం నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. అనంతరం క్యాలెండర్లను కాలనీలో ఇంటింటికి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు తూడి విద్యాసాగర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రాష్ట్రపతి అవార్డు గ్రహీత పరికిపండ్ల వేణు, కోశాధికారి తౌటం నరసింహస్వామి, కమిటీ బాధ్యులు దొండపాటి వేణుగోపాల్ రెడ్డి, ఏనుగుల రామిరెడ్డి, ఇమ్మనేని సుందర్ రావు, కాసాగాని కుమారస్వామి, తీగల చంద్రమౌళి, సురభి వినోద రావు, ఎడుదొడ్ల రాజేందర్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విద్య, సంస్కారంతోనే చక్కటి వ్యక్తిత్వం

**➲ సీడబ్ల్యూసీ సభ్యులు కె.దామోదర్**




**వరంగల్ వాయిస్, హనుమకొండ :** విద్యార్థులు విద్యపై దృష్టి కేంద్రీకరిస్తూ మంచి సంస్కారం కలిగిఉంటేనే వారిలో చక్కటి వ్యక్తిత్వం వికసిస్తుందని మోటివేషనల్ స్పీకర్ , హనుమకొండ సీడబ్ల్యూసీ సభ్యులు కజాంపురం దామోదర్ అన్నారు. గురువారం ప్రభుత్వ ప్రాక్టీసింగ్ పాఠశాలలో ఏర్పాటు చేసిన 'సంస్కార వికాస శిక్షణ' కార్యక్రమంలో ముఖ్య వక్తగా హాజరై ప్రసంగిస్తూ 'జీవితానికి ముఖ్యమైన విద్యపై ఎక్కువ శ్రద్ధపెడుతూ, చదువుతో పాటు, సంస్కారం, మంచి అలవాట్లు, క్రమశిక్షణ ఉన్నతమైన వ్యక్తిత్వాన్ని అలవరుచుకోవాలన్నారు. విద్యార్థుల ఆలోచనలు ఎప్పుడు కూడా తమ ఆలోచనలు తప్పుడు మార్గంలో కాకుండా ఉన్నత దిశలో సాగాలన్నారు. పాఠశాల దశ నుండే ఉన్నతంగా ఎదగడానికి గొప్పమహానుభావుల జీవిత చరిత్రలు చదివి స్ఫూర్తి పొందాలన్నారు. ఉన్నతమైన అలవాట్లు, సత్ప్రవర్తన, కష్ట పడే స్వభావం అలవర్చుంటేనే జీవిత లక్ష్యాన్ని చేరుకోగలరని అన్నారు. సీనియర్ సిటీజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు దామెరనర్సయ్య (రిటైర్డ్ డీఎస్పీ) మాట్లాడుతూ ప్రతి విద్యార్థి విద్యార్థి దశ నుండే మంచి వ్యక్తిత్వాన్ని అలవరుచుకోవాలని, జీవితంలో ఉన్నతంగా స్థిరపడాలంటే ప్రణాళికాబద్ధంగా చదవాలన్నారు. సీనియర్ సిటిజన్ శ్రీనివాసమూర్తి మాట్లాడుతూ.. తల్లిదండ్రులు, పెద్దలను, గురువులను గౌరవించాలన్నారు. ఉత్తమమైన అలవాట్లను పెంపొందించుకోవడంలో ఎలాంటి నిర్లక్ష్యం ప్రదర్శించకూడదని అన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, నూతన సంవత్సరంపై, సెల్ ఫోన్ పై పాటలను ఆలపించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉమాదేవి అధ్యక్షత వహించారు. సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్, ఓరుగల్లు కన్స్యూమర్ ప్రొటెక్షన్ కౌన్సిల్ అధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో సీనియర్ సిటీజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యదర్శి తేరాల యుగంధర్, లక్ష్మినారాయణ పాఠశాల స్టాఫ్, బీఎడ్ చాత్రోపాధ్యాయులు 350మంది విద్యార్థులు పాల్గొన్నారు.

## గుడిసె వాసులకు పట్టాలిచ్చి పక్కా గృహాలు నిర్మించాలి



**వరంగల్ వాయిస్, శాయంపేట :** పేదలు వేసుకున్న గుడిసె వాసులకు ఇంటి పట్టాలిచ్చి ఇందిరమ్మ పక్కా గృహాలు నిర్మించి ఇవ్వాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి తోట భిక్షపతి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం శాయంపేట మండల కేంద్రంలోని సీపీఐ గుడిసె వాసుల సమావేశం పార్టీ మండల కార్యదర్శి బత్తిని సదానందం అధ్యక్షతన జరుగగా ముఖ్య అతిథిగా సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి తోట భిక్షపతి హాజరై మాట్లాడారు. శాయంపేట మండలంలో సీపీఐ ఆధ్వర్యంలో నిరుపేదలు గుడిసెలు వేసుకొని నివసిస్తున్నారని, వారందరూ ఇండ్ల స్థలాల కోసం, పక్కా ఇండ్ల నిర్మాణం కోసం ఏండ్ల తరబడి పోరాడుతూనే ఉన్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసి, పేదలకు, ప్రభుత్వ భూములలో గుడిసెలు వేసుకుని నివసిస్తున్న వారికి ఇండ్ల స్థలాలు, పట్టాలిచ్చి ఇందిరమ్మ పక్కా గృహాలు నిర్మించి ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల సహాయ కార్యదర్శి అనుకారి అశోక్, నాయకులు గుంటి రాజేందర్, వొల్లాల రమేష్, ఎండీ అంకుశావలీ, బండారి సాంబయ్య, చెరుపెల్లి కొమురయ్య, గాజు కొమురయ్య, పల్లా అనిల్, బోగి రామదేవి, తీగల కల్పన, గోవింద్ సృజన, సీపీఐ గుడిసె వాసులు పాల్గొన్నారు.

## మహా పడిపూజలో బీఆర్ఎస్ నాయకులు



**వరంగల్ వాయిస్, పరకాల :** స్థానిక అయ్యప్ప గుడి వద్ద గురువారం మహా పడిపూజలో బీఆర్ఎస్ నాయకులు పరకాల మున్సిపల్ వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్ రెడ్డి, కౌన్సిలర్స్, మండల యూత్ అధ్యక్షులు శాతరాశి సనత్ పటేల్, మహిళా అధ్యక్షులు గంటా కళావతి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.

## యువతతోనే భారత్ కు బంగారు భవిష్యత్తు



**వరంగల్ వాయిస్, ఆత్మకూర్ :** యువత తోటే భారతదేశానికి, తెలంగాణ రాష్ట్రానికి బంగారు భవిష్యత్తు ఉంటుందని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. గురువారం పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి నివాసంలో నూతన సంవత్సర పర్వదినాన్ని పురస్కరించుకొని పరకాల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాదాసి శ్రీధర్ ఆధ్వర్యంలో యూత్ కాంగ్రెస్ నేతలు పుష్పగుచ్చాలని అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే ను కలిసిన వారిలో ఆత్మకూర్ మండల యూత్ అధ్యక్షుడు తనుగుల సందీప్, దామెర మండల యూత్ అధ్యక్షులు నల్ల సుధాకర్, పోలేపాక ప్రశాంత్, బాగాది రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ హెచ్ఎం ఉద్యోగుల క్యాలెండర్ ఆవిష్కరణ



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ఎన్ హెచ్ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ హనుమకొండ జిల్లా-2025 సంవత్సరం క్యాలెండర్ ను గురువారం హనుమకొండ డీఎంహెచ్ఓ డాక్టర్ అల్లం అప్పయ్య చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం జాతీయ ఆరోగ్య మిషన్ కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజేష్ ఖన్నా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్. కె.లలితా దేవి, వరంగల్ జిల్లా ఏఐటీయూసీ అధ్యక్షుడు కందిక చెన్నకేశవులు, హనుమకొండ జిల్లా ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రెసిడెంట్ బత్తుల విష్ణుమూర్తి , అసోసియేట్ ప్రెసిడెంట్ బి.అశోక్, ఆర్గనైజింగ్ సెక్రటరీ దామెర ప్రమీల, స్టేట్ వైస్ ప్రెసిడెంట్ ఆచంట అభిషేక్, స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ నూర సంపత్ కుమార్, రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ నూకల అంజి, తదితరులు పాల్గొన్నారు.

### వరంగల్ డీఎంహెచ్ఓ చేతుల మీదుగా..

అనంతరం వరంగల్ జిల్లా డీఎంహెచ్ఓ డాక్టర్ బి.సాంబశివరావు చేతుల మీదగా యూపీహెచ్ సీ-2025 క్యాలెండర్ ను యూపీహెచ్ సీ ఉద్యోగులు గురువారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ వరంగల్ జిల్లా ప్రెసిడెంట్ జన్ను కొర్నాల్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమం అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ వరంగల్ జిల్లా కోశాధికారి రామ రాజేష్ ఖన్నా, జాయింట్ సెక్రటరీలు డి.సప్న, నూకల అంజి, ఎం.శ్రీనివాస్ బాబు, వైస్ ప్రెసిడెంట్ ఏకుల చిరంజీవి, స్టేట్ వైస్ ప్రెసిడెంట్ ఆచంట అభిషేక్, స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ నూర సంపత్ కుమార్ పాల్గొన్నారు.



## దబిడి దిబిడే - బాలయ్య కొత్త పాట రిలీజ్

సింహా సినిమాలో దబిడి దిబిడే అంటూ నందమూరి బాలకృష్ణ చెప్పే డైలాగ్ ఏ రేంజ్‌లో ఫేమస్ అయ్యిందో ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. ఇప్పుడిదే డైలాగ్‌ను పాటగా మార్చేసి ప్రేక్షకుల ముందుకొస్తున్నాడు. బాలకృష్ణ టైటిల్ రోల్ పోషిస్తున్న చిత్రం డాకు మహారాజ్. ఎన్‌బీకే 109 తెరకెక్కుతున్న ఈ చిత్రానికి బాబీ దర్శకత్వం వహిస్తున్నాడు. జనవరి 12న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో ప్రమోషన్స్‌లో బిజీగా ఉంది టీం. తాజాగా డాకు మహారాజ్ థర్డ్ సింగిల్ దబిడి దిబిడి సాంగ్‌ను ఇవాళ సాయంత్రం 5:16 గంటలకు లాంచ్ చేయనున్నారు. ఈ విషయాన్ని తెలియజేస్తూ సాంగ్ లుక్ విడుదల చేశారు. అన్‌స్టాపబుల్ మాస్ బ్లాస్ట్ సాంగ్‌లో బాలకృష్ణ, ఊర్వశి రౌటేలా స్టైలిష్ మాస్ డ్యాన్స్ ఉండబోతున్నట్టు లుక్ చెప్పకనే చెబుతోంది. ఇప్పటికే లాంచ్ చేసిన హై ఎనర్జిటిక్ నెట్టింట సూపర్ హైప్ క్రియేట్ చేస్తోంది. ఈ చిత్రంలో బాలీవుడ్ డ్యాన్సింగ్ క్వీన్ ఊర్వశి రౌటేలా, శ్రద్ధా శ్రీనాథ్ ఫీమేల్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్నారు. బాబీ డియోల్ విలన్‌గా నటిస్తుండగా.. ప్రగ్యాజైశ్వాల్, చాందినీ చౌదరి ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రాన్ని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమా బ్యానర్లపై సూర్యదేవర నాగవంశీ , సాయి సౌజన్య సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ప్రమోషన్స్‌లో భాగంగా టెక్సాస్‌లోని డల్లాస్‌లో జనవరి 4నలో సాయంత్రం 6 గంటల నుంచి ప్రీ రిలీజ్ ఈవెంట్ జరుగనున్న విషయం తెలిసిందే.






## త్రిబాణధారి బార్బరిక్‌తో ప్రేక్షకుల ముందుకు సత్యరాజ్

టాలీవుడ్ డైరెక్టర్ మారుతి కాంపౌండ్ నుంచి మైథలాజికల్ కాన్సెప్ట్‌తో వస్తోన్న చిత్రం త్రిబాణధారి బార్బరిక్. మోహన్ శ్రీవత్స దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీలో సత్యరాజ్ లీడ్ రోల్ రోల్‌లో నటిస్తున్నాడు. ఇప్పటికే ఈ మూవీ టైటిల్ గ్లింప్స్‌ను షేర్ చేయగా.. నెట్టింట వైరల్ అవుతోంది. ఈ చిత్రం నుంచి తాజాగా సత్యరాజ్ పాత్ర లుక్‌ను షేర్ చేశారు మేకర్స్. సత్యరాజ్ ఈ చిత్రంలో డ్యాక్టర్ శ్యామ్ కథు పాత్రలో నటిస్తున్నాడు. బార్బారిక్ ప్రపంచంలో సత్యరాజ్ పాత్ర కీలకంగా సాగనున్నట్టు పోస్టర్‌తో తెలియజేశాడు డైరెక్టర్. ఈ మూవీ టీజర్‌ను జనవరి 3న ఉదయం 10 గంటలకు విడుదల చేయనున్నారు. రామాయణ, మహాభారతాల పాత్రలను తీసుకుని ఇప్పటికే చాలా సినిమాలు రాగా.. తాజాగా ఇదే జోనర్‌లో భీముడు మనవడు, ఘటోత్కచుడు కుమారుడు బార్బరిక్ కథ ఆధారంగా ఈ సినిమా వస్తుంది. ఎవరు తాతా ఇతను..? అని చిన్నారి అడుగగా.. ప్రపంచం గుర్తించని గొప్ప యోధుడమ్మా.. భీష్ముడా తాతా..? హహ కాదమ్మా.. అంటూ సాగే డైలాగ్స్‌తో మాధవా.. వెయ్యేనుగుల బలశాలి భీముడికి మనవడిని. ఘటోత్కచుడుకు కుమారుడిని అంటూ బార్బరిక్ పాత్రను ఎలివేట్ చేసే ఇంట్రడక్షన్ వీడియో స్టన్నింగ్‌గా సాగుతూ సినిమాపై క్యూరియాసిటీ పెంచేస్తుంది. మారుతి సమర్పణలో వానర సెల్యూలాయిడ్ బ్యానర్‌పై విజయ్‌పాల్ రెడ్డి అడిధాలా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ మూవీలో వశిష్ఠ ఎన్ సింహా, సంచి రాయ్, సత్యం రాజేశ్, క్రాంతి కిరణ్, వీటీవీ గణేశ్, మొట్ట రాజేంద్ర, ఉదయ భాను ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు.



## ఆ ఘటనలో అల్లు అర్జున్‌ది తప్పు లేదు : బోనీకపూర్




పుష్ప–2 స్క్రీనింగ్ సందర్భంగా సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాట ఘటనపై బాలీవుడ్ ప్రముఖ నిర్మాత బోనీ కపూర్ తాజాగా స్పందించారు. తొక్కిసలాట ఘటనలో అల్లు అర్జున్ తప్పేమీ లేదన్నారు. మహిళా అభిమాని మృతికి అల్లు అర్జున్‌ని బాధ్యుడిని చేయడం సరికాదన్నారు. ఈ ఘటనలో బన్నిని నిందించాల్సిన అవసరం లేదని వ్యాఖ్యానించారు. జనాలు ఎక్కువగా రావడం వల్లే ఈ పరిస్థితి నెలకొందని అన్నారు. 'సౌత్ ఇండియాలో హీరోలకు ఫ్యాన్ ఫాలోయింగ్ ఎక్కువే. తమిళ్, తెలుగు స్టార్ హీరోల సినిమాలు విడుదల సమయంలో థియేటర్ల వద్ద వేలాది మంది బారులు తీరడం నేను స్వయంగా చూశాను. నేను నిర్మించిన అజిత్ సినిమాని చూసేందుకు అర్ధరాత్రి 1 గంటకు థియేటర్‌కు వెళ్లా. అప్పుడు థియేటర్ వెలుపల 20 వేల నుంచి 25 వేల మంది అభిమానులు ఉన్నారు. అంతమందిని చూసి నేను ఒక్కసారిగా షాక్ అయ్యాను. ఇక సినిమా షో ముగించుకుని 3:30 నుంచి 4 గంటల మధ్య బయటకు వచ్చా. అప్పుడు కూడా చాలా మంది థియేటర్ బయట ఉన్నారు. రజినీకాంత్, చిరంజీవి, జూనియర్ ఎన్టీఆర్, రామ్ చరణ్, మహేష్ బాబు వంటి అగ్ర నటుల చిత్రాల విడుదల సమయంలో ఇలానే జరుగుతుంది. ఆయా స్టార్స్ సినిమాల రిలీజ్‌లకు పెద్ద ఎత్తున అభిమానులు తరలి వస్తారు. అలా జనాలు పరిమితికి మించి రావడం వల్లే సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాటకు దారితీసింది. ఈ ఘటనలో మహిళ ప్రాణాలు కోల్పోవడం బాధాకరం. ఇందులో అల్లు అర్జున్ తప్పేమీ లేదు. ఆయన్ని నిందించాల్సిన అవసరం లేదు' అని బోనీ కపూర్ చెప్పుకొచ్చారు. కాగా, పుష్ప2 సినిమా బెనిఫిట్ షో సందర్భంగా హైదరాబాద్ సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొకిసలాట ఘటనలో పోలీసులు ఇటీవల అల్లు అర్జున్‌ను అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. అయితే అదే రోజు హైకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేయడంతో ఆయన జైలు నుంచి విడుదలయ్యారు. నాలుగు వారాలపాటు ఈ బెయిల్‌ను మంజూరుచేసిన కోర్టు రూ.50 వేల వ్యక్తిగత బాండ్లు చంచల్‌గూడ జైలు సూపరింటెండెంట్‌కు సమర్పించాలని ఆదేశించింది. మరోవైపు నాంపల్లి కోర్టు అతడికి 14 రోజుల జ్యుడిషియల్ రిమాండ్ విధించింది. ఈ రిమాండ్ ఇటీవలే ముగియడంతో ఆయన వర్చువల్‌గా కోర్టుకు హాజరయ్యారు. అప్పుడే అల్లు అర్జున్ తరఫు న్యాయవాదులు బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. దీంతో ఈ పిటిషన్‌పై నాంపల్లి కోర్టులో రేపు విచారణ జరగనుంది.

## గేమ్ ఛేంజర్ సెన్సార్ పూర్తి



గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ తేజ్ నటిస్తున్న హై వోల్టేజ్ యాక్షన్ మూవీ గేమ్ ఛేంజర్. తమిళ స్టార్ డైరెక్టర్ శంకర్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. కార్తీక్ సుబ్బరాజు కథను అందిస్తున్నాడు. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై ఈ సినిమాను దిల్ రాజు భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నాడు. ఆర్ఆర్ఆర్ వంటి బ్లాక్ బస్టర్ తర్వాత రామ్ చరణ్ మూవీ కోసం మెగా అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న విషయం తెలిసిందే. అభిమానుల ఎదురుచూపులకు బ్రేక్ చేస్తూ.. జనవరి 10న ప్రేక్షకుల ముందుకు రానుంది ఈ చిత్రం. అయితే ఈ సినిమా విడుదలకు ఇంకా 8 రోజులు కూడా లేకపోవడంతో తాజాగా సెన్సార్ పూర్తి చేసుకుంది ఈ చిత్రం. పొలిటికల్ థ్రిల్లర్‌గా రానున్న ఈ సినిమాకు సెన్సార్ బోర్డ్ యూ/ఏ సర్టిఫికెట్ జారీ చేసింది. రన్ టైం విషయానికి వస్తే.. 165.30 నిమిషాల (2:45 గంటలు) రన్‌టైమ్‌తో ఈ సినిమా అలరించడానికి సిద్ధమైంది. మరోవైపు ఈరోజు సాయంత్రం 5 గంటలకు ఈ సినిమా ట్రైలర్‌ను విడుదల చేయనున్నారు మేకర్స్. ఈ సినిమాలో రామ్ చరణ్ డ్యూయల్ రోల్‌లో నటించబోతున్నాడు. రామ్‌నందన్ అనే యువ ఐఏఎస్ అధికారిగా కనిపించడంతో పాటు, తండ్రి అప్పన్న పాత్రనూ ఆయనే చేశారు. కియరా అద్వాని, అంజలి, సముద్రఖని, సునీల్, శ్రీకాంత్, నాజర్ తదితరులు ఈ సినిమాలో కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

## ధనుష్ కొత్త సినిమా..



గతేడాది 'కెప్టెన్ మిల్లర్', 'రాయన్' వంటి సినిమాలతో సూపర్ హిట్‌లను అందుకున్నాడు ధనుష్. రాయన్ సినిమాతో అయితే మెగఫోన్ పట్టి మరోసారి దర్శకుడిగా నిరుపించుకున్నాడు. అయితే ఆయన దర్శకత్వంలో వస్తున్న తాజా చిత్రం 'ఇడ్లీ కడై (ఇడ్లీ కొట్టు)'. ఈ చిత్రంలో ధనుష్ ప్రధాన పాత్రలో నటిస్తూ.. దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమాను డాన్ పిక్చర్స్ నిర్మిస్తుండగా.. నిత్యమీనన్ కథానాయికగా నటిస్తుంది. అయితే న్యూ ఇయర్ కానుకగా ఈ మూవీ నుంచి ఫస్ట్ లుక్‌ను విడుదల చేసింది చిత్రబృందం. ఈ ఫస్ట్ లుక్ చూస్తుంటే.. గ్రామీణ నేపథ్యంలో తీర్చిదిద్దుతున్నట్లు తెలుస్తుంది. మరోవైపు ఈ సినిమాను సమ్మర్ కానుకగా.. ఏప్రిల్ 10న ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు చిత్రబృందం వెల్లడిరచింది. ఈ సినిమాతో పాటు ఇళయరాజా బయోపిక్, శేఖర్ కమ్ముల కుబేరా సినిమాలో నటిస్తున్నాడు ధనుష్.



# మల్కాపూర్ కు ఆరు నెలల్లో గోదావరి జలాలు

- **కల్వకుంట్ల కుటుంబానికి వేల కోట్లు, వంద ఎకరాలు ఎక్కడి నుండి వచ్చాయి**
- **స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

**వరంగల్ వాయిస్, స్టేషన్ ఘనపూర్ :** మల్లన్న గండి నుండి మల్కాపూర్ గ్రామానికి ఆరు నెలల్లో గోదావరి జలాలు తీసుకువచ్చి రెండు పంటలకు నీరు అందిస్తానని స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి హామీ ఇచ్చారు. ఇందుకు సంబందించిన పంపు హౌస్, పైప్ లైన్ పనులను వారం రోజుల్లోనే ప్రారంభించనున్నట్లు స్పష్టం చేశారు. చిల్పూర్ మండలం మల్కాపూర్ గ్రామంలో గ్రామ అభివృద్ధిపై స్థానికులతో నిర్వహించిన ముఖాముఖి కార్యక్రమంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో నెలకొన్న ప్రధాన సమస్యలు, అభివృద్ధి పనులను గ్రామస్తులు, స్థానిక నాయకులు ఎమ్మెల్యేకు వివరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గత 30ఏళ్లుగా స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ అభివృద్ధికి నా శాయశక్తుల కృషి చేస్తున్నాని తెలిపారు. నూతన సంవత్సరం 2025లో మొట్ట మొదటి కార్యక్రమం మల్కాపూర్ గ్రామస్తులతోనే అని ఇది శుభ సూచకమన్నారు. మల్కాపూర్ గ్రామం గొప్ప రాజకీయ చైతన్యం కలిగిన గ్రామం, విభిన్న ఆలోచనలు, అభిప్రాయాలు, విధానాలు కలగలిసిన గ్రామం అందుకే మీ అందరితో అభిప్రాయాలు పంచుకుంటే నియోజకవర్గ అభివృద్ధికి దోహదపాడుతాయని మల్కాపూర్ గ్రామానికి వచ్చానన్నారు. 15ఏళ్ల తర్వాత కూడా నాపై నమ్మకంతో మళ్ళీ నన్ను ఎమ్మెల్యే గా గెలిపించిన నియోజకవర్గ ప్రజలకు ఎన్ని చేసిన, ఎంత చేసిన తక్కువేనని వారి ఋణం తీర్చుకోలేనిదని తెలిపారు. కల్వకుంట్ల కుటుంబం అవినీతి కేసులలో ఇరుక్కుపోయిందన్నారు. నిజంగా నీతిమంతులే అయితే తెలంగాణ రాష్ట్రంలో ఒక్క కల్వకుంట్ల కుటుంబం పైనే ఎందుకు ఇన్ని అవినీతి ఆరోపణలు వస్తున్నాయని ప్రశ్నించారు. 2014 ముందు వాళ్ళ ఆస్తులు ఎన్ని.. ఇప్పుడు ఉన్న ఆస్తులు ఎన్నో తెలపాలని డిమాండ్ చేశారు. వేల కోట్ల రూపాయలు, వందల ఎకరాల భూములు ఎలా వచ్చాయో బయట పెట్టాలని సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# స్వయం సహాయక సంఘాలను ప్రోత్సహిస్తాం

- **పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి**
- **హనుమకొండ, వరంగల్ కలెక్టర్లతో కలిసి సమీక్ష**



**వరంగల్ వాయిస్, పరకాల :** స్వయం సహాయక సంఘాలను ప్రోత్సహించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం తగు సహకారం అందిస్తుందని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం హనుమకొండ కలెక్టరేట్ లో వరంగల్, హనుమకొండ జిల్లా కలెక్టర్లతో ఏర్పాటు చేసిన సమావేశంలో రేవూరి మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాలను ప్రోత్సహించడం ద్వారా గ్రామీణ మహిళల ఆర్థిక అభివృద్ధి బలోపేతం చెందుతుందన్నారు.
పరకాల నియోజకవర్గం అభివృద్ధిలో భాగంగా పాలసేకరణ కేంద్రాలు, సోలార్ విద్యుత్ కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. ప్రతి మండలంలో 350 మందిని గుర్తించి వారికి టైలరింగ్ లో తర్ఫీదు ఇవ్వనున్నట్లు తెలిపారు. వీటికి ఉమెన్ ఇంటర్ పెన్యూర్ హబ్ సహకారం అందిస్తుందన్నారు. స్వయం సహాయక సంఘాల ద్వారా చేసిన ఉత్పత్తులను దేశీయ, విదేశీ మార్కెట్ లో విక్రయించే విధంగా చర్యలు చేపడితే మంచి ఫలితాలను సాధించవచ్చన్నారు. వారు తయారు చేసిన ఉత్పత్తులకు మరింత మెరుగు దిద్దేందుకు మెరుగైన శిక్షణ ఇచ్చే విధంగా డీఆర్డీఏ మెప్మా, పరిశ్రమల శాఖ తగు చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య మాట్లాడుతూ మార్కెట్ డిమాండ్ మేరకు వస్తువులు తయారు చేసే విధంగా వారికి నైపుణ్యాలతో కూడిన శిక్షణ ఇవ్వాలని తద్వారా వారు ఆర్థికంగా ఎదగడానికి దోహదపడుతుందన్నారు. వరంగల్ జిల్లా కలెక్టర్ శడాక్టర్ సత్య శారదా మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాలకు అవసరమైన నైపుణ్యాలను పెంపొందించేందుకు సరైన శిక్షణను అందింవ్వాలన్నారు. స్వయం సహాయక సంఘాల ద్వారా ప్రాథమిక సెక్టారులోని వ్యవసాయం, ఇండస్ట్రియల్, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను ఏర్పాటు చేసేందుకు ప్రోత్సహించాలన్నారు. ఉమెన్ ఇంటర్ పెన్యూర్ హబ్ సీఈఓ సీత మాట్లాడుతూ మహిళలను పారిశ్రామికవేత్తలుగా మార్చడమే ఉయ్ హబ్ ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ఈ సమావేశంలో డీఆర్ఓ గణేష్, హనుమకొండ ఆర్ డీఓ నారాయణ, హనుమకొండ డీఆర్డీఓ శ్రీను, వరంగల్ డీఆర్డీఓ కౌసల్యదేవి, తహశీల్దార్లు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# రెండు రోజులు నీటి సరఫరా బంద్

## ధర్మసాగర్ ప్రధాన పైప్ లైన్ కు మరమ్మత్తులు

**వరంగల్ వాయిస్, వరంగల్ :** ధర్మసాగర్ నుంచి వచ్చే ప్రధాన పైప్ లైన్ కు ఖిలా వరంగల్ ప్రాంతంలో ఏర్పడిన లీకేజీకి మరమ్మత్తు పనులు కొనసాగుతున్నందున రెండు రోజులు శుక్ర, శని వారాల్లో వరంగల్ అండర్ రైల్వే జోన్ పరిధిలో నీటి సరఫరా ఉండదని బల్దియా ఎస్ఈ ప్రవీణ్ చంద్ర తెలిపారు. ఈ సందర్భంగా ఇట్టి పరిధిలోని ప్రాంతాలైన కరీమాబాద్, నాగమయ్య టెంపుల్, నాగేంద్ర నగర్, శివ నగర్, చింతల్, ఖిలా వరంగల్, తూర్పు కోట, ఖిలా వరంగల్, మధ్య కోట, మైసయ్య నగర్, శాఖ రాసి కుంట ప్రాంతాల్లో నీటి సరఫరా జరగదని ఆయా ప్రాంతాల ప్రజలు గమనించి సహకరించాలని ఎస్ఈ కోరారు.



# పార్కింగ్ స్థలాన్ని గుర్తించండి

- **నగర మేయర్ గుండు సుధారాణి**

**వరంగల్ వాయిస్, వరంగల్ :** పారిశుద్ధ్య వాహనాలను నిలిపేందుకు కావాల్సిన పార్కింగ్ స్థలాన్ని గుర్తించాలని నగర మేయర్ గుండు సుధారాణి అధికారులకు సూచించారు. గురువారం బల్దియా ప్రధాన కార్యాలయంలో వివిధ విభాగాల వింగ్ అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మేయర్ పాల్గొని సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ స్టేడియం సమీపంలో నిర్మించ తలపెట్టిన స్విమ్మింగ్ పూల్ పనులను మూడు నెలల్లో పూర్తి చేసేలా చూడాలని, పారిశుద్ధ్య వాహనాలను నిలపడానికి పార్కింగ్ ప్రాంతాలను గుర్తించాలని ఇందుకోసం బల్దియా ఆవరణలో లాండ్రోమాట్ తో పాటు ప్రధాన కార్యాలయానికి సమీపంలోని అనువైన ప్రదేశాలను గుర్తించాలన్నారు. వాహనాలను మంచి స్థితిలో శుభ్రంగా ఉంచడానికి ట్రాన్స్‌ఫర్ స్టేషన్‌లు, పార్కింగ్ ప్రాంతాలకు సమీపంలో గుర్తించబడిన పారిశుధ్య వాహనాలను శుభ్రపరిచే స్థలాన్ని ఎంపిక చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.

### బల్దియా కార్యాలయంలో ఆకస్మిక తనిఖీలు..

అంతకుముందు బల్దియా ప్రధాన కార్యాలయం ఆవరణలో మేయర్ గుండు సుధారాణి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇండోర్ స్టేడియం సమీపంలో నూతనంగా నిర్మించనున్న స్విమ్మింగ్ పూల్ ప్రాంతాన్ని, ప్లానిటోరియం ఏరియాతో పాటు తాత్కాలిక మరుగుదొడ్లుగా ఏర్పాటు చేయనున్న టాయిలెట్ బస్ లను పరిశీలించి వాటి స్థితిగతులను సీఎంహెచ్ఓను అడిగి తెలుసుకున్నారు. కాకతీయ మ్యూజికల్ గార్డెన్ కు ఎదురుగా ఉన్న బల్దియా స్థలంలో పచ్చదనాన్ని ఏర్పాటు చేయాలని హెచ్ఓను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ జోనా, ఎస్ఈ ప్రవీణ్ చంద్ర, సీఎంహెచ్ఓ డాక్టర్ రాజారెడ్డి, బయాలజిస్ట్ మాధవ రెడ్డి, డీఎఫ్ఓ శంకర్ లింగం, ఇంచార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, హెచ్ఓలు రమేష్, లక్ష్మా రెడ్డి, డిప్యూటీ కమిషనర్ లు రవీందర్, కృష్ణారెడ్డి, ప్రసన్న రాణి, పన్నుల అధికారి బిర్రు శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# ఆదర్శ కమ్యూనిస్టు నేత కామ్రేడ్ ఏబీ బర్ధన్

- **సీపీఐ జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి**
- **పార్టీ కార్యాలయంలో బర్ధన్ వర్ధంతి సభ**

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** దేశంలోనే ఆదర్శ కమ్యూనిస్టు నేత కామ్రేడ్ ఏబీ బర్ధన్ జీవితం ఆదర్శమని సీపీఐ జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి అన్నారు. గురువారం హనుమకొండ బాలసముద్రంలోని సీపీఐ జిల్లా కార్యాలయంలో సీపీఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి అమరజీవి కామ్రేడ్ ఏబీ బర్ధన్ 9వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కర్రె భిక్షపతి మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ మాజీ జాతీయ కార్యదర్శి ఏబీ బర్ధన్ కామ్రేడ్ తన చివరి శ్వాస వరకు కమ్యూనిస్టు సిద్ధాంతాలను అనుసరించి ప్రజలతో, కార్యకర్తలతో నిరాడంబరమైన జీవితాన్ని గడిపారన్నారు. బర్ధన్ 1924 సెప్టెంబర్ 24న నాగపూర్ లో జన్మించి విద్యార్థి దశ నుంచి ఏఐఎస్ఎఫ్ లో పని చేసి కమ్యూనిస్టు భావాలతో ఎదిగి నాగపూర్ ఎమ్మెల్యేగా ప్రజా సేవ చేస్తూ దేశంలో ప్రజా సమస్యలపై అలుపెరగని పోరాటాలు చేస్తూ సీపీఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శిగా కమ్యూనిస్టు ఉద్యమానికి విశేష సేవలు అందించారన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా మాజీ కార్యదర్శి సిరబోయిన కరుణాకర్, జిల్లా సహాయ కార్యదర్శులు తోట భిక్షపతి, మద్దెల ఎల్లేష్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎన్.అశోక్ స్టాలిన్, జిల్లా నాయకులు మునిగాల బిక్షపతి, బత్తిని సదానందం, వేల్పుల సారంగపాణి, యేషబోయిన శ్రీనివాస్, జక్కు రాజు గౌడ్, గుంటి రాజేందర్, బరిగల కుడిస్వామీ తదితరులు పాల్గొన్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com